


# నవభూమి హైదరాబాద్

09 ఆగస్టు,2025 శనివారం|పేజీలు:9

www.epaper.navabhoomi.in


## ఎస్ఎల్‌బిసి పనుల పునరుద్ధరణకు

# రూట్ మ్యాప్

- డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలో సమీక్ష
- ఎస్ఎల్‌బిసి పనుల పునరుద్ధరణకు రూట్ మ్యాప్
- రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకం
- నిపుణుల కమిటీ సూచనల మేరకు పనులు ప్రారంభం
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు సమ్మక్క సారక్క బ్యారేజ్‌పై ఐఐటి ఖరగ్ పూర్ నివేదిక**



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 8 :** ఎన్.జి.ఆర్.ఐ ఆధ్వర్యంలో ఎలక్ట్రోమెగ్నటిక్ సర్వే జియాలోజికల్ సర్వే ఇండియా భాగస్వామ్యంతో ఏరియల్ లీడార్ సర్వే నిర్వహిస్తాం మూడు దశాబ్దాల అనంతరం నీటిపారుదల శాఖలో పదోన్నతులు సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు రంగంలోకి దిగిన నిపుణుల బృందాలు సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్‌పై ఐఐటి ఖరగ్ పూర్ అధ్యయన నివేదిక సమగ్ర పరిశీలన అర్ధాంత రంగా నిలిచి పోయిన ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్ట్ పనుల పునరుద్ధరణకు ప్రణాళికా బద్దంగా కార్యాచరణకు పూనుకున్నామని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఆయన వెల్లడించారు ఈ విషయమై శుక్రవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. నీటిపారుదల రాష్ట్ర సలహాదారుడు ఆడిత్యాదాస్ నాథ్,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఇ.ఎన్.సి లు అంజద్ హుస్సేన్, రమేష్ బాబు,ఆర్ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు,సి.ఇ అజయ్ కుమార్ తదితరులు ఈ సమీక్ష లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఎల్.బి.సి పనులను పునః ప్రారంభించేందుకు ఇప్పటికే ప్రణాళికలు రూపొంచినట్లు ఆయన తెలిపారు. అందుకు అవసరమైన నిధులను సమకూర్చు కోవడంతో పాటు పాలనా పరమైన అనుమతులు పొందేందుకు గాను త్వరలోనే ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లతో సమావేశం కానున్నట్లు ఆయన తెలిపారు. దురదృష్టవశాత్తు జరిగిన ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాదం అనంతరం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ నివేదికను,సూచనలను అనుసరించి పునరుద్ధరణ ప్రక్రియ మొదలు పెట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. శ్రీశైలం దిగువ బాగాం నుంచి వచ్చే వరద కాలువ మిగిలిన 9 కిలోమీటర్ల టన్నెల్ తవ్వకానికి ఆటంకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా ప్రతి సంవత్సరం ఆ నీటిని ఎత్తిపోసేందుకే ప్రతీ సంవత్సరం 750 కోట్లు కేవలము విద్యుత్ చార్జీలను చెల్లించాల్సి వస్తుందన్నారు. అత్యంత వెనుకబడిన ప్రాంతాలకు సాగు నీరు,ఫ్లోరోసిస్ రహిత సాగు నీటిని అందించేందు కుద్దేశించ బడిన ఈ ప్రాజెక్ట్ మరో తొమ్మిది కిలోమీటర్లు సొరంగ మార్గం పూర్తి అయ్యే సమయంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరమన్నారు. అందులో భాగంగా నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో హెలికాప్టర్ ద్వారా ఎలక్ట్రోమెఘ్నటిక్ సర్వే నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పర్వత భూభాగంలో ఉన్నందున హెలికాప్టర్ సర్వే తప్పని సరైందన్నారు.ప్రాజెక్టు పునరుద్ధరణ పనుల ప్రారంభానికి ఈ సర్వే దోహద పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అంతే గాకుండా జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ని కుడా ఈ పనుల్లో భాగస్వామ్యం చేస్తామన్నారు. పునరుద్ధరణ పనులు ప్రణాళికా బద్దంగా నిర్వహించేందుకు గాను లిడార్ సర్వే ను కుడా నిర్వహించ బోతునట్లు ఆయన ప్రకటించారు. అదే సమయంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పొందిన అంచనా వ్యయాన్ని మించనీయకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మూడు దశాబ్దాల తరువాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు మూడు దశాబ్దాల సుదీర్గ విరామం అనంతరం నీటిపారుదల శాఖలో పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేశామన్నారు.అదీ కుడా పారదర్శకంగా నిర్వహించామని, ఏ.ఇ.ఇల నుండి సి.ఇ ల వరకు 47 మంది అసిస్టెంట్ ఇంజినీర్ల నుండి డిప్యూటీ ఇంజినీర్ల వరకు 127 మంది,ఎస్.ఇ ల నుండి సి.ఇ ల వరకు 13 మంది ఉన్నారన్నారు. అన్నీ విభాగాల సిబ్బందికి 33 సంవత్సరాల తరువాత స్కెల్ తో పాటు పదోన్నతులను క్రమబద్ధీ కరించామన్నారు. ఇందుకు ప్రతిభ, సీనియారిటీలను ప్రాతిపదికను తీసుకున్నామన్నారు. ఇక నుండి నీటిపారుదల శాఖా సిబ్బంది తమ తమ బాధ్యతలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని ఆయన ఉద్బోధించారు.పెండింగులో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేసే పనులలో నిమగ్నం కావాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు.

**సింగూర్ డ్యామ్‌కు కట్టుదిట్టమైన చర్యలు**

సింగూర్ డ్యామ్ ను పరిశీలించి అత్యవసర భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంలో ఉపేక్షిస్తే సహించేది లేదన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డ్యామ్ లు,రిజర్వాయర్ లతో పాటు ఇతర జలాశయాలను నిత్యం పర్యవేకక్షించాలని ఆయన సూచించారు. ప్రమాదం అని భావించి ప్రాంతాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**సమ్మక్క సారక్క బ్యారేజ్‌పై ఐఐటి ఖరగ్ పూర్ నివేదిక**

తెలంగాణ రాష్ట్రంలో నిర్మిస్తున్న సమ్మక్క బ్యారేజ్ తో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుల బ్యాక్ వాటర్ తో ఛత్తీస్ ఘడ్ పై చూపే ప్రభావాల పై ఐ ఐ టి ఖరగ్ పూర్ జరిపిన అధ్యయనం నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చేరింది. ములుగు జిల్లా ఏటూరునాగరం మండలంలోని తుపాకులగూడెం గ్రామ సమీపంలో నిర్మిస్తున్న సమ్మక్క బ్యారేజ్ నిర్మాణం తెలంగాణా ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అటువంటి బ్యారేజ్ నిర్మాణంతో ఛత్తీస్ ఘడ్ లో సుమారు 40 హెక్టార్లు ముంపు కు గురవుతుందని ఐ ఐ టి ఖరగ్ పూర్ ఇచ్చిన నివేదికలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. దీని ప్రభావం ఛత్తీస్ ఘడ్ లోని కోటూర్,తార్లగూడ,గంగారాం,కంబల్పేట లతో 10.9 చ.కి.మీ భూబాగం ముంపుకు గురౌతుందని అధ్యయనంలో తేలిందన్నారు. అయితే అదే సమయంలో ఈ బ్యారేజ్ ని పూర్తి చేసేందుకు గాను ఛత్తీస్ ఘడ్ తో సంప్రదించి అవసరమైన అను మతులు తీసుకుంటామన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 6.94 టి.యం.సిల నీటితో 16.40 ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు.2017 లో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ నిర్మాణం 2022లో పూర్తి కావల్సి ఉండగా వివిధ కారణాలతో పనులలో జాప్యంజరిగిందన్నారు.ఛత్తీస్ ఘడ్ తో సంప్రదింపులు జరిపి త్వరితగతిన పూర్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# సైబర్ నేరాల ముఠాలపై ఉక్కుపాదం

- సైబరాబాద్ పోలీసుల భారీ ఆపరేషన్
- 11 కేసులు ఛేదన, 15 మంది అరెస్ట్
- సైబరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ బి.సాయి శ్రీ



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 08:** సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దేశవ్యాప్తంగా విస్తరించిన సైబర్ నేరాల ముఠాలపై ఉక్కుపాదం మోపారు. జూలై 29 నుండి ఆగస్టు 4వ తేదీల మధ్య కేవలం వారం రోజుల్లో 11 సైబర్ క్రైమ్ కేసులను ఛేదించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 15 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు సైబరాబాద్ సైబర్ క్రైమ్ డిసిపి బి.సాయిశ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఛేదించిన కేసుల్లో అత్యధికంగా ట్రేడింగ్ మోసాలకు సంబంధించినవే ఉన్నాయని పోలీసులు వెల్లడించారు. మొత్తం 11 కేసుల్లో 9 కేసులు ట్రేడింగ్ మోసాలకు సంబంధించినవి కాగా, వీటిలో 12 మంది నిందితులను అరెస్ట్ చేశారు. వీటితో పాటు ఒక గేమింగ్ మోసం కేసులో ఇద్దరిని, ఒక వ్యాపార మోసం కేసులో మరొకరిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసిన నిందితుల నుంచి 14 మొబైల్ ఫోన్లు, 13 సిమ్ కార్డులు, 8 డెబిట్ కార్డులు, 4 ప్రొప్రైటర్షిప్ స్టాంపులు, ఒక ఆధార్ కార్డ్, ఒక పాన్ కార్డును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.




**ప్రజలకు కీలక సూచనలు:**

సైబర్ మోసాల పట్ల ప్రజలు అన్ని వేళల్లో అప్రమత్తంగా ఉండాలి. అధిక రాబడి ఆశ చూపే పెట్టుబడి, ట్రేడింగ్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి.

డబ్బు బదిలీ చేసే ముందు లావాదేవీలను క్షుణ్ణంగా పరిశీలించాలి. ఆధార్, బ్యాంక్ ఖాతా, ఓటీపీ వంటి వ్యక్తిగత వివరాలు అడిగితే అనుమానించాలి.

వాట్సాప్, టెలిగ్రామ్, ఈ-మెయిల్ వంటి వాటికి వచ్చే గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయవద్దు.

ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 నెంబరుకు కాల్ చేయడం ద్వారా గానీ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్ క్రైమ్.జిఒవి.ఐఎన్ వెబ్ సైట్లో గానీ ఫిర్యాదు చేయాలని సైబరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ సూచించారు.

## వర్షాలతో తలెత్తే ఇబ్బందులు, వరద సమస్య

# పరిష్కారంపై సమీక్ష

- చర్చించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 8 :** ఇందుకు సంబంధించి అన్ని విభాగాల అధికారుల అభిప్రాయాలను తీసుకున్న సీఎం నిన్న రాత్రి కురిసిన వర్షానికి హైదరాబాద్ నగరం అతలాకుతలమైన పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం వరదనీటి ప్రవాహానికి అడ్డంకులు ఉండటమే నగరంలో ఈ దుస్థితి తలెత్తుతోందన్న అధికారులు ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ లోని వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్న సీఎంహైదరాబాద్ నగరంలోని వరదనీరు మూసీని చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి ప్రతీ చెరువు, నాలాలు, ఇతర కాలువలను మూసీకి అనుసంధానం చేయాలని సూచించిన సీఎం చెరువులను పునరుద్ధరణ, నాలాలను



వెడల్పు ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న సీఎం ఎక్కడ వర్షం పడినా నీరు చెరువుల్లోకి, నాలాల్లోకి, అటునుంచి మూసీలోకి చేరేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన సీఎం భవిష్యత్ లో నగరంలో ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా ఉండాలంటే మూసీ పునరుజ్జీవనం అవసరమని గుర్తు చేసిన సీఎం మూసీ పునరుజ్జీవనమే వరద సమస్యకు శాశ్వత పరిష్కారమని ఆ దిశగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన సీఎం మూసీ పునరుజ్జీవనంతో వర్షాకాలంలో నీటి ప్రవాహం, ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టొచ్చని అభిప్రాయపడ్డ ముఖ్యమంత్రి ఆ దిశగా హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్న సీఎం

# రాత్రి పూట దొంగతనం చేసే దొంగలను అరెస్ట్ చేసిన కేపీహెచ్‌బి పోలీసులు

### 15 తులాల బంగారు ఆభరణాలు, 2 తులాల వెండి ఆభరణాలు, 30 తులాల వెండి వస్తువులు స్వాధీనం






**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 8:** రాత్రివేళ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నేరస్తులను కేపీ హెచ్ బి పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి 15 తులాల బంగారు ఆభరణాలు, 2 తులాల వెండి ఆభరణాలు, 30 తులాల వెండి వస్తువులు స్వాధీనం అయ్యాయి. అదనంగా ఒక మొబైల్ ఫోన్, ఒక కత్తి, ఒక కారు కూడా స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, సీఐ రాజశేఖర్‌రెడ్డి నిందితుల వివరాలను వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అరెస్టయిన వారు కనపర్తి శివ, కనపర్తి సత్యనారాయణ. ఇద్దరూ కదియం గ్రామానికి చెందినవారే. వారిపై గతంలో మూడు కేసులు నమోదయ్యాయి. వాటిలో ఒకటి మియాపూర్ పోలీస్ స్టేషన్లో, మిగతా రెండు బచ్చుపల్లి పోలీస్ స్టేషన్లో ఉన్నాయి. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన దర్యాప్తు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్. వివేక్‌రెడ్డి, ఎస్. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 8 :** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. మహిళల సాధికారతతో పాటు మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని అన్నారు. గృహజ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరా క్యాంటీన్లు,ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోనూ మహిళలకే పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో మహిళలందరూ భాగస్వాములయ్యే వరకు ప్రజా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు. మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, ఎక్కడ మహిళల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని అన్నారు. అక్కా చెల్లెళ్లందరికీ తమ ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, అందరి దీవెనలతో విజయవంతంగా ప్రజాపాలన సాగిస్తుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు

# గురుకుల పాఠశాలలో టీచర్ పోస్ట్ భర్తీకి ఆహ్వానం

**కొత్తగూడెం ఆగస్టు 8 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల కొత్తగూడెం పాల్వంచ లో టీజీటీ.జనరల్ సైన్స్ విభాగంలో (మహిళా ఉపాధ్యాయురాలు) భర్తీ కోసం ఆహ్వానించారు.

దరఖాస్తుదారులు సంబంధిత డిగ్రీ, బీఈడీ, కనీసం మూడు (3) సంవత్సరాల బోధన అనుభవం కలిగిన సర్టిఫికెట్లతో పాల్వంచ బుల్లూరిగూడ మైనారిటీ బాలికల పాఠశాలలో సోమవారం సాయంత్రం 4:00 లోపు అందజేయాలని పాఠశాల ప్రిన్సిపల్ ఫర్హీన్ బేగం ఓ ప్రకటనలో తెలిపారు.

# మాయమైన నాలాలు పట్టించుకోని అధికారులు

### ■ శిల్పా బృందావనం కాలనీ పరిసరాలను పర్యవేక్షించిన ఎర్రబెల్లి సతీష్ రావు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 8:** ఆల్విన్ కాలనీ 124వ డివిజన్‌లోని శిల్పా బృందావనం కాలనీ వాసులు నాలా సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. అంబిర్ చెరువు నుండి వచ్చే తూముకి నాలా, కాలనీ మెయిన్ రోడ్డు దాటి ఎల్లమ్మ చెరువులో కలిసేలా ఉండేది. కానీ గత ఆరు, ఏడు నెలలుగా కాలనీకి ఆనుకొని ఉన్న నాలా భాగం వెలుపలి వ్యక్తుల ఆక్రమణకు గురైంది. అక్కడ ఇళ్లు కట్టుకోవడంతో నాలా పూర్తిగా కనుమరుగైపోయింది. దీంతో వర్షం పడినప్పుడు కాలనీ నుంచి బయటకు వెళ్లాల్సిన వర్షపు నీరు జామ్ అవుతోంది. నిన్న కురిసిన వర్షానికి కాలనీ మెయిన్ గేట్ వద్ద ఉన్న ఆలయం దగ్గర నీరు నిలిచిపోవడంతో డ్రైనేజీ పొంగి రోడ్లన్నీ నీటమునిగాయి. వాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో ఈ సమస్యను కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లకు తెలియజేయగా వారు వచ్చి పర్యవేక్షించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

ఫలితంగా సమస్య యధావిధిగా కొనసాగుతోంది. విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు శిల్పా బృందావనం కాలనీ పరిసరాలను పర్యవేక్షించారు. నాలా సమస్యను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను ఖండించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 8:** కామారెడ్డి బిసి డిక్లరేషన్ అని అసెంబ్లీ ఎన్నికల్లో బిసి ల ఓట్లు రాబట్టుకొని ఇప్పుడు రోజుకో డ్రామా పేరుతో బిసి లను కాంగ్రెస్ పార్టీ నిండా మోసం చేసింది అని ఎమ్మెల్యే వేముల అన్నారు. రేవంత్ రెడ్డి వి అన్ని ఉట్టి మాటలే అని ...బిసి లపై కాంగ్రెస్ ఉన్న చిత్తశుద్ధి ఎంటో తెలిసిపోయింది అన్నారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అని బుకాయించి..కామారెడ్డి బిసిడిక్లరేషన్ పేరుతో కేంద్ర నాయకులను రాష్ట్రానికి పిలిచి దొంగ హామిలిప్పించారు. అసెంబ్లీ తీర్మాణం అని,బిసి బిల్లు అని ఒకసారి,ఆర్డినెన్స్ అని ఇంకోసారి ఇలా చివరగా బీసీ లను నమ్మించడానికి నిన్న ఢిల్లీ లో ధర్నా పేరిట పూటకో డ్రామా కాంగ్రెస్ పార్టీ ఆడింది. తీరా బీసీ రిజర్వేషన్ ల అమలు కేంద్రం,ప్రధాని పైకి తోసి రేవంత్ రెడ్డి కాడి ఎత్తేసాడు ఢిల్లీలో నీ ధర్నా కు కూతవేటు దూరంలో ఉన్న రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,సోనియా గాంధి, మల్లిఖార్జున ఖర్గే ఒక్కరన్న ఎందుకు రాలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీకి బిసి లపై ఉన్న ప్రేమ అని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు నీ చేతగాని తనం బయటపడేసరికి బిఆర్ఎస్ వాళ్ళు ధర్నాకు రాలేదు తలా తోక లేని విమర్శలు బిఆర్ఎస్ పార్టీ పై చేస్తున్నాడు రాహుల్ గాంధీని ప్రధాని చేసి బిసిరిజర్వేషన్లు సాధిస్తం అంటున్న రేవంత్ రెడ్డి అప్పటి వరకు స్థానిక సంస్థల ఎన్నికలు ఆపుతావా..? రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేది ఎప్పుడు ?మీరు చెప్పిన బిసి డిక్లరేషన్ అమలు అయ్యేది ఎప్పుడు? బిసి లను మభ్యపెట్టడానికి తెచ్చిన కామారెడ్డి బిసిలు డిక్లరేషన్ రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఆటకెక్కించింది? బిసి ప్రజలారా రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ బి సి లకు చేస్తున్న మోసాన్ని గ్రహించండి.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పండి. రేవంత్ రెడ్డి కేసీఆర్ ఫామ్ హౌజ్ అనే జైల్లో బందీ అయ్యాడు అని అంటున్నావు. రేవంత్ రెడ్డి నువ్వే ఒకప్పటి జైలు పక్షివి..నీ చరిత్ర తిరగేసి చూసుకో. నీలాగే అందరూ జైల్లో ఉండాలనుకొనే రాక్షస మనస్తత్వం నీది.కేసీఆర్ బాజాప్త ఆయన తన నియోజకవర్గంలో, స్వంత ఇంటిలో ఉంటున్నాడు. నీ పాలనలో తిరోగమనం పాలవుతున్న తెలంగాణ ను మళ్ళీ గాడిలో పెట్టడానికి సిద్ధం అవుతున్నాడు. నువ్వు ప్రజలకిచ్చిన హామీలు అమలు పరచక పాలన గాలి కొదిలేసి గాలి మాటలతో పబ్బం గడుపుతున్నావు. ఇకనైనా గాలి మాటలు మాని ప్రజలకు హామీలు నెరవేర్చే పనిలో ఉండాలని సూచిస్తున్నాను

# జేఎన్టీయూలో తీజ్ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 8:** జేఎన్టీయూ హైదరాబాద్‌లో తీజ్ ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. బంజారా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 12న ప్రారంభమయ్యే ఈ వేడుకలు ఆగస్టు 21న తీజ్ నిమజ్జనం తో ముగియనున్నాయి. ఈ ఉత్సవాల పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొ. బి. బాలు నాయక్ (డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్), ప్రొ. ఇ. రాంజీ నాయక్ (డైరెక్టర్ ఆఫ్ ఇన్నోవేటివ్ లెర్నింగ్ అండ్ టిచింగ్), ప్రొ. సైదా నాయక్ హాజరయ్యారు. బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షుడు దేవావత్ శ్రీకాంత్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోస్టర్ ఆవిష్కరణకు బీటెక్, పీజీ, పరిశోధక విద్యార్థులతో పాటు సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కన్వీనర్ ధరావత్ సింహాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ తిరుపతి, ప్రధాన కార్యదర్శి సాయి కిరణ్, ఉపాధ్యక్షులు గౌతమ్, విష్ణువు, జగన్, మోహిత్, మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ధర్మ, రాహుల్, గణేష్, రఘురామ్, సుశాంత్, క్రీడా సమన్వయకర్త నాయక్ తదితరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు



## మేడ్చల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 8:** లైన్స్ క్లబ్ మేడ్చల్ అజయ్ గార్గ్ సహకారంతో అల్వాల్ లోతుకుంట గణపతి దేవాలయం వద్ద అల్పాహారం బాటసారూలకు అందజేశారు ప్రతి నెల పౌర్ణమి పురస్కరించుకొని సామాజిక సేవ చేస్తున్నట్లు క్లబ్ సభ్యులు తెలిపారు .రేపు అనగా శనివారం రాఖీ పౌర్ణమి పండుగ ఉన్నందున ఒకరోజు ముందుగానే అల్పాహారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలసుధన్, శ్రీనివాస్ రెడ్డి ,అరవింద్, నాగ్ , సిమర్జిత్ సింగ్, డింపుల్, అరవింద్ పాల్గొన్నారు

## ప్రజలందరికీ 'రక్షా బంధన్' శుభాకాంక్షలు

### - పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 8:** మానవ సంబంధాల్లోని పవిత్రమైన సహోదరభావాన్ని పెంపొందించే రక్షా బంధన్ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆత్మీయ అన్న చెల్లెళ్ళకు, అక్క తమ్ముళ్ళకు, ప్రజలకు, ఆత్మీయ సోదర సోదరీ మణులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, అధికారులకు, ఆత్మీయులకు, శ్రేయోభిలాషులకు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ రక్షా బంధన్ (రాఖీ) పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అక్కా తమ్ముళ్ల, అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రక్షా బంధన్ అని అన్నారు. ఈ గొప్ప అనుబంధం, ఆప్యాయత, ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. సోదర సోదరీమణుల అనురాగానికి సంకేతమైన ఈ పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని, అన్నా తమ్ముళ్లు తమ అక్కా చెల్లెళ్ళకు ఎల్లవేళలా అండగా నిలబడుతారనే భరోసా రాఖీ పండుగలో ఇమిడి ఉన్నదని తెలియచేశారు. అన్నంటే అమ్మలో మొదటి సగం.. నాన్నలో రెండో సగం.. అన్న చెల్లెళ్ల అనురాగానికి గుర్తే రక్షా బంధనం అని, రాఖీ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు

## కన్నుల పండువగా శ్రావణ కుంకుమ పూజ

**గార్ల, నవభూమి, ఆగస్టు 8:** వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని గార్ల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం శ్రావణ శుక్రవార లక్ష్మి సహస్ర నామ కుంకుమ పూజను మహిళలు కన్నుల పండువగా నిర్వహించారు. తొలుత వరలక్ష్మి అమ్మ వారిని తిరుమంజన చేసి ఆలయ మండపం లో ప్రతిష్ఠింపజేయగా ఆలయ వంశపారంపర్య అర్చకుడు కాండూరి లక్ష్మీనారాయణ చార్యులు వేదమంత్రాలు వల్లిస్తున్నగా మహిళలు కుంకుమ పూజ జరిపారు. అమ్మ వారికి గార్ల కు చెందిన ఊరుగొండ పాండు, కళ్యాణి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించగా బోనగిరి విజయలక్ష్మి, పుల్లఖండం కవిత,కొదుమూరిలక్ష్మీ శ్రావణి, చందా సంధ్యా, పాల్గొని వ్రతం నిర్వహించారు

# బోనాల కొండాపూర్

## దళితులపై పోలీసుల దాడిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

### ■ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశం

**హైదరాబాద్, నవభూమి, ప్రతినిధి,ఆగస్టు 8 :** మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల కొండాపూర్ దళితుల పై పోలీసుల చెసిన దాడి పై సమగ్ర దర్యాప్తు జరపాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల కొండాపూర్ దళితుల పై బైంసా, చేగుంట పోలీసులు చెసిన దాడి పై శుక్రవారంనాడు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య విచారణ జరిపారు.ఈసందర్భంగా పోలీసుల దాడి పై బాధితులు చంద్రం, రత్న , సంజీవ్, గ్రామస్తులు వివరించారు. మఫ్టిలో వచ్చిన పోలీసులు మా కుమారుడు సురేష్ ను పెట్రోల్ తీసుకురమ్మని ఫొన్ చెయించి పిలిపించుకొని చిత్రహింసలకు కు గురి చేసిన వారిని పట్టుకొనికి ప్రయత్నించగా ఇద్దరు పారిపోయి ఒకరు దొరికితే పోలీసులు అని చెప్పగానె గ్రామ పెద్దలకు అప్పజెప్పగా చేగుంట పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్.ఐ.చైతన్య రెడ్డి ఎలాంటి విచారణ చేయకుండా నే లాఠి చార్జి చేశారని ,బూతులు తిట్టారని,బాధితులు కన్నిటి పర్యంతమయ్యారు. మహిళ పోలీసులు లేకుండా నే తనను అరెస్టు చెసి తల వెంట్రుకలు పట్టి లాగరని బాధితురాలు రత్న వివరించారు. స్టేషను లో కులం పేరుతో దూషించి అత్యాచారం చెయిస్తాని ఎస్.ఐ బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. దళితులంటె పోలీసులు ఎమైన చేయచ్చు నా అని బాధితుడు చంద్రం ప్రశ్నించారు. మఫ్టిలో వచ్చి బైంసా పోలీసుల పై దొంగలాగా దళితయువకుడి పై దాడి చేశారని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ వివరించారు. చేగుంట ఎస్.ఐ దళిత వాడ పై పడి దౌర్జన్యానికి పాల్పడ్డారని చర్యలు తీసుకొవాలని కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వివరించారు. తుప్రాన్ డిఎస్ పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ తమకు సమాచారం లేకుండా బైంసా ఐడి పార్టి పోలీసులు బి.కొండాపూర్ కు మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో నిందితుల కొసం వచ్చారని



ఈ సందర్భంగా జరిగిన పరస్పర దాడి పై విచారణ వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. పోలీసుల పై దాడి చేయడం వారికి గాయాలు కావడంతోనె వివాదం జరిగినదని పోలీసులకు కొన్ని అధికారాలు వున్నాయని చెప్పగా డిబిఎఫ్ నేత శంకర్ చట్ట ప్రకారం పోలీసులకు కొట్టె అధికారం లేదని ఒక వైపు ఫ్రెండ్లి పోలీసులమని చెప్పుకుంటా దళితుల పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. బాధితుల పై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,పోలీసుల వెధింపుల కు మైసయ్య మరణించినందున పోలీసుల పై హత్య నేరంతో పాటు,ఎస్సీ,ఎస్టి అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చెయాలని చైర్మన్ బక్కి వెంకటయ్య కు విన్నవించారు.అందరి వాదనలు ఒపికగా విన్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ బైంసా పోలీసుల తప్పిదం, చేగుంట పోలీసుల అతి ఉత్సాహం వల్ల నే దళితుల పై దాడి జరిగినదని ఈ సంఘటన పై సమగ్ర దర్యాప్తు జరపాలని పోలీసులను అదేశించారు. దాడి బాధకరమని విచారం వ్యక్తం చేశారు.జిల్లా ఎస్.పి,కలెక్టర్ లతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబాన్ని అదుకొవాలని తుప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి, చేగుంట తహసీల్దారు శ్రీ కాంత్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రామయం పేట సి.ఐ,వెంకట రాజం,దళిత సంఘాల నాయకులు దుబాషి సంజీవ్,సామల అశోక్, కొండి స్వామి,బ్యాగరి వేణు,బండారు రాజు ,పుట్ట రాజు, గ్రామ నాయకులు రాజిరెడ్డి,శ్రీ నివాస్ తదితరులు పాల్గొన్నారు.









## ఎమ్మెల్యే సమక్షంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ జె ఎన్ గౌడ్

**మల్కాజిగిరి-నవభూమి ప్రతినిధి :** అనారోగ్యానికి గురై ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్నా పలువురి లబ్ధిదారులకు శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. గోగికర్ మనీషా 9,500,వి. వీరశం 18,000 మున్వర్ అలీ అహ్మద్ ,60,000,ఖైరునిసా బేగం, 42,000, మడ్డి సరిత 30,000, వాసగోని పద్మ 60,000 ఈ కార్యక్రమంలో మల్కాజిగిర డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్, వెంకన్న , శ్రీనివాస్ గౌడ్, జనార్ధన్, నవీన్,హేమంత్, వంశీ,ఉస్మాన్, మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి,మారుతి పాల్గొన్నారు.



## ఏఆర్‌కె టిఫిన్, క్యాటరర్స్ సెంటర్‌ను ప్రారంభించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 8:** అల్వాల్ డివిజన్ కిష్టమ్మ ఎంక్లేవ్ నాగిరెడ్డి కాలనీ చౌరస్తాలో ఏ ఆర్ కె టిఫిన్స్ మరియు క్యాటరింగ్ ను నిర్వాహకులు ఆకుల కొండల్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి శనివారం ప్రారంభించారు. హనుమంతరావు.ఆయన మాట్లాడుతూ సూచి శుభ్రత, శ్రేష్టత వినియోగదారుని సంతృప్తి పొందే విధంగా ఆహార పదార్థాలను అందించాలని నిర్వాహకులకు సూచించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంతరెడ్డి ,సూర్యకిరణ్, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, సంతోష్ రెడ్డి, దేవేందర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వాసవీ మాతకు లక్ష పుష్పార్చన



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 8 :** అల్వాల్ పట్టణ పరిధి సాయి సూర్య ఎన్క్లేవ్ ఫేస్ 2, ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు వాసవి టెంపుల్ రోడ్ లో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్య పంచసూక్త విధానేన అభిషేకం, అలంకారం, లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిపురం ఆనంద్ బాబు, కమిటీ సభ్యులు, స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సుభద్రమ్మ సేవలు చిరస్మరణీయం

**గార్ల, నవభూమి, ఆగస్టు 8:** నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతం తో పార్టీ పురోభివృద్ధితో పాటు నిరంతరం ప్రజాసమస్యలపై పోరాటాలు సాగిస్తూ అమరత్వం పొందిన సిపిఎం పార్టీ నాయకురాలు, మాజీ ఎంపిటిసి అలవాల సుభద్రమ్మ సేవలు చిరస్మరణీయమని పార్టీ సీనియర్ నాయకుడు కందునూరి ఈశ్వర లింగం అన్నారు. గార్ల మంగపతిరావు భవనంలో శుక్రవారం సుభద్రమ్మ ఐదవ వర్ధంతి వేడుకలను పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుభద్రమ్మ ఆశయ సాధనకు పార్టీ కార్యకర్తలు పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, నాయకులు వీరస్వామి, నాగమణి, లోకేశ్వర రావు, మౌలానా, శ్రీను, రామకృష్ణ, వీరభద్రం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చొరవతో కదిలిన అధికారులు

■ కౌకూర్ మహాదేవ్‌పురలో త్వరలో సీసీ రోడ్లు





**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 8:** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు నాయకత్వంలో, స్థానిక ప్రజల చిరకాల వాంఛ అయిన సీసీ రోడ్ల నిర్మాణం త్వరలో సాకారం కానుంది.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మహాదేవ్‌పురలోని అంతర్గత రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రోడ్లపై గుంతలు ఏర్పడి, ప్రయాణానికి తీవ్ర అంతరాయం కలుగుతోందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల అభ్యర్థన మేరకు వెంటనే స్పందించిన మాజి శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు , సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.జీహెచ్ఎంసీ డిప్యూటీ ఇంజనీర్ రఘు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్, స్థానిక యువజన నాయకులు ,ప్రజా ప్రతినిధులతో కలిసి శు క్రవారం మహాదేవ్‌పురలో పర్యటించారు. క్షేత్రస్థాయిలో రోడ్ల దుస్థితిని పరిశీలించిన అధికారులు, దెబ్బతిన్న పాత రహదారుల స్థానంలో వెంటనే కొత్త సీసీ రోడ్లను నిర్మిస్తామని స్థానికులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంత రావు మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం నాణ్యమైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని, మహాదేవ్‌పురలో రోడ్ల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి, పూర్తి చేస్తామని తెలిపారు.కౌకూర్ ప్రాంతంలో జరుగుతున్నా అభివృద్ధి పనులకు పూర్తిగా సహకరిస్తున్న 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ గారికి ప్రజలు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డి.ఈ. రఘు, అంజి రెడ్డి, సోను కుమార్, శివరాజ్, బజరంగ్‌దళ్ యువజన సంఘం సభ్యులు కిరణ్, అరిఫ్, అహ్మద్, శివ, మణీష్, హరినాథ్, ఆదిత్య, సందీప్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలలు పతకాలు సాధించే కర్మాగారాలుగా మారాలి

- ■ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంలో శిక్షణ - ప్రతి 3 నెలలకోసారి విద్యార్థి ఫలితాలపై సమీక్ష
- ■ స్పోర్ట్స్ స్కూళ్ళు, అకాడమీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు
- ■ క్రీడలపై సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరి







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 8:** తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు, అకాడమీలు పతకాలు సాధించే కర్మగారాలుగా మారాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు. ఎల్బీ స్టేడియంలో చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి ఆయనరాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూళ్లు, అకాడమీల పనితీరు, సవాళ్లు, భవిష్యత్ ప్రణాళికపై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ,2025%–%26 విద్యా సంవత్సరానికి పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరగాలనిహకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌తో పాటు కరీంనగర్, ఆదిలాబాద్ స్కూళ్లలో ఆధునిక క్రీడా శిక్షణ, విద్యలో మెరుగుదల సాధించాలని అధికారులకు సూచించారు.హకీంపేట్‌లో తక్షణ మరమ్మతులు, అన్ని స్కూళ్లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ అథారిటీ అకాడమీల పనితీరు మెరుగుపరిచి విద్యార్థి క్రీడాకారుల్లో స్ఫూర్తిని కలిగించే కార్యక్రమం నిర్వహించాలని కోరారు స్పోర్ట్స్ స్కూల్లో అకాడమీ లలో త్రైమాసికంగా బ్యాటరీ టెస్టులు నిర్వహించి , కంప్యూటరైజ్డ్ రిపోర్టులు తయారుచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు పంపించే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు. ప్రతిభ ఆధారంగా విద్యార్థుల వర్గీకరణ చేసి క్రీడా ప్రతిభ లేని వారిని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లకు బదిలీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్లో పనిచేసే అధికారులు సిబ్బంది కోర్సులు అందరూ విద్యార్థుల సంక్షేమం కోసం తమ పిల్లలుగా చూసుకోవాలని వారికి ఇబ్బందులు రాకుండా వారి యోగక్షేమాలు చూడాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రేరణాత్మక తరగతులు, వ్యక్తిత్వ వికాస అంశాల్లో శిక్షణ యోగ శిక్షణ తప్పనిసరి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. తెలంగాణ విద్యార్థిని విద్యార్థులు సాధించిన విజయాలను ప్రదర్శించేందుకు ప్రతి స్పోర్ట్స్ స్కూల్ అకాడమీల్లో విద్యార్థుల తల్లిదండ్రుల కొరకు విజిటర్స్ హాల్స్ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఎల్.బి. స్టేడియంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నిర్మాణం చేసి అన్ని అకాడమీలను స్పోర్ట్స్ స్కూల్ లలో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను ఈ కాన్ఫరెన్స్ వాళ్లకు అనుసందించాలని తెలిపారు. క్రమం తప్పకుండా క్రీడా శాఖలోని అన్ని విభాగాలపై నిరంతరం సమీక్షలు చేస్తామని తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్లో అకాడమీల పనితీరు మెరుగుపరచడమే కాకుండా అన్ని అంశాలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు అందరి అభిప్రాయాలు తీసుకుంటూ సమగ్ర క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు. విధుల్లో అలసత్వం వహించే ఎవరిని కూడా ఉపేక్షించమని మంత్రి శ్రీహరి తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె. శివసేన రెడ్డి, తో పాటు హకింపేట స్పోర్ట్స్ స్కూల్ ప్రత్యేక అధికారి టి. మమత, డిప్యూటీ డైరెక్టర్లు జి చంద్ర రెడ్డి జి. రవీందర్, డా. రవి శంకర్ పల్లెల, , ఎస్.ఎం. బాషా, జి. అశోక్ కుమార్, పి. సందీప్ కుమార్, సురేష్ కాలేరు తదితరులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ నగర్‌లో బిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ సత్యానారాయణ, పుప్పాల భాస్కర్



**కుత్బుల్లాపూర్ -ఆగష్టు8:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం లోనీ129 డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ లో సుమారు 20.00 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు స్థానికకార్పొరేటర్మంత్రిసత్యనారాయణ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ గారితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సత్యనారయణ మాట్లాడుతూ గత 9 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో డివిజన్ లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో కూడా సూరారం డివిజన్ మరింత అభివృద్ధి చేస్తానని, అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ నగర్ అధ్యక్షులు దారం శివ గుప్తా గారు , మాజీ అధ్యక్షులు బషీరుద్ధిన్ , సత్యనారయణ గుప్తా , రైల్వే బషీర్ , నిరంజన్ , శివ నాయక్, సునీల్ లతా రెడ్డి, సంధ్య, మల్లేష్, కృష్ణ రెడ్డి,ముకుంద రావు, తాటి రవి కుమార్, డేవిడ్, లక్మణ్, గణేష్, శేకర్ మరియు కమిటీ సభ్యులు బస్తీ వాసులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు బాచుపల్లి శ్రీ ముత్యాలమ్మ దేవి, దుండిగల్ శ్రీ రాజరాజేశ్వరి దేవి,శ్రీ పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం

**కుత్బుల్లాపూర్- ఆగష్టు 8: నవభూమి-** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తననివాసంరవద్దరోజువారికార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాచుపల్లి బాచుపల్లి శ్రీ ముత్యాలమ్మ దేవిబోనాలజాతర,తోట్టెలకార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానన్నీ అందజేశారు. దుండిగల్శ్రీ రాజరాజేశ్వరి. దేవి, శ్రీపోచమ్మతల్లి బోనాలు, ఫలహారం బండి కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానన్నీ అందజేశారు.జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్యతిధిగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్ ఎస్ యుఐ మాజీ అధ్యక్షులు కూన రాఘవేందర్ గౌడ్గార్లకునియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు ఆహ్వానాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..





# తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను డెరెక్టర్ సెకండరీ హెల్త్‌గా త్వరలో అప్‌గ్రేడ్ చేస్తాం

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 8 :** అసోసియేట్ ప్రొఫెసర్స్ నుండి ప్రొఫెసర్స్ గా పదోన్నతులు కల్పించినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ల సంఘం ప్రతినిధులు . తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో 1690 డాక్టర్ పోస్టుల భర్తీ కీ సానుకూలంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా స్పందించారు . డాక్టర్ల పోస్టుల భర్తీకీ తెలంగాణ మెడికల్ బోర్డు త్వరగా విధివిధానాలు రూపొందించాలని మంత్రి దామోదర్ ఆదేశం. డాక్టర్ల ఉద్యోగాల భర్తీలో వయోపరిమితి పెంపు పై నిబంధనలు రూపొందించటానికి కమిటీ నీ నియమిస్తాం. మంత్రి దామోదర్ రాజనర్సింహా . లో క్యాడర్ స్ట్రెంత్ పెంపు పై కమిషనర్ డా . అజయ్ కుమార్ తో చర్చించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా . డాక్టర్ల సంఘం ప్రతినిధులతో సంగారెడ్డి లోని తన నివాసం లో మంత్రి దామోదర్ రాజనర్సింహా సమావేశం డాక్టర్ల సమస్యల పై అసోసియేషన్ ప్రతినిధులు చేసిన విజ్ఞప్తి పై మంత్రి దామోదర్ రాజనర్సింహా సానుకూలంగా స్పందించారు ఈ సమావేశం లో తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు డా . నరహరి , సెక్రెటరి జనరల్ డా . లాలు ప్రసాద్ , డా . రాహుఫ్ , డా . వినయ్ కుమార్ , డా. గోపాల్ ,డా . క్రాంతి , డా . అశోక్ , డా . రామ్ సింగ్ లు పాల్గొన్నారు

# ఆడబిడ్డలకు ఆర్థిక సాధికారతే అసలైన రక్షాబంధన్

- కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- తెలుగింటి ఆడబిడ్డలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 8 :** అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల ప్రేమ అనురాగం, అప్యాయతకు ప్రతీకగా జరుపుకునే పండుగ రాఖీ పౌర్ణమి. అలాంటి పర్వదినాన్ని తెలుగు రాష్ట్రాల్లోని సోదరసోదరీమణులు ఘనంగా జరుపుకోవాలని ఆశిస్తున్నాను. రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరసోదరీమణులకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. తోడపుట్టిన సోదరికి కష్ట సుఖాల్లో ఆ జన్మాంతం తోడుంటానని సోదరుడు ఇచ్చే అభయమే రక్షాబంధన్. యుగాలు మారినా, తరాలు మారినా రాఖీ పౌర్ణమి ప్రత్యేకత అలాగే నిలిచిపోయింది. తెలుగురాష్ట్రాల్లోని ఆడపడుచులకు, అనునిత్యం ఆశీస్సులు కురిపించే అక్కాచెల్లెళ్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ.. ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం మొదటినుంచి మహిళల పక్షపాతి అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలోని కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రజప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ప్రభుత్వ పథకాల్లో ఆడబిడ్డలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. మహిళా సాధికారత కోసం డ్వాక్రా ఆడబిడ్డలకు వడ్డీల్లేని రుణాలు ఇస్తున్నామని అన్నారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం, భద్రత, అభివృద్ధికి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహిళలకు అన్నివేళలా, అన్నివిధాలా అండగా ఉంటానని రక్షాబంధన్ సందర్భంగా హామీ ఇస్తున్నానని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు

# ఘనంగా రక్షాబంధన్ ఉత్సవాలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 8:** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్, బోడుప్పల్ బ్రాంచ్‌లలో రక్షాబంధన్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ మరియు బోడుప్పల్ శాఖల ప్రాంగణాలు సాంస్కృతిక ఉత్సాహంతో, ఆనందోత్సాహాలతో నిండిపోయాయి. పిల్లలు రక్షాబంధన్ పండుగను ఎంతో ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో జరిపారు. ఈ కార్యక్రమంలో లోటస్‌ల్యాప్ విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మా జాతీయ సలహాదారు, తెలంగాణ గ్రీన్ అంబాసిడర్ కోమటిరెడ్డి గోపాల్ పాల్గొ:న్నారు.














# విద్యుత్ శాఖ అధికారి, సిబ్బంది నిర్లక్ష్యం విడాలి

## సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్ – ఆగస్టు 8'(నవభూమి ప్రతినిధి)** నిన్న కురిసిన వర్షానికి రింగ్ బస్తి,సిసల బస్తిలో అనేక గృహాలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగిందని, నిన్న సాయంత్రమే సమాచారం ఇచ్చినపటికి ఇంత వరకు పట్టించుకోకపోవడం,ప్రజలు స్టేషన్‌కు వస్తే వాళ్ళతో అమర్యాదగా మాట్లాడటం,ఇదే విషయాన్నీ ఏఈ కి తెలియచేస్తే వారితో కూడా సిబ్బంది ప్రసాద్ దురుసుగా మాట్లాడటం వారికీ ప్రజలపట్లఉన్న నిర్లక్ష్యం తెలియచేస్తుందని అలాంటి సిబ్బందిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేసారు. మధ్యాహ్నం 12:30 కావస్తున్న ఏఈ కార్యాలయానికి రాకపోవడం, సిబ్బంది ఎవరు ఉన్నారు,ఎవరు లేరు అనేది తెలియకపోవడం గమనార్హం అని, యదారాజాతధా ప్రజా అధికారి,సిబ్బంది పనిచేస్తున్నారని,ఇప్పటికైనా పనులు సకాలంలో పూర్తిచెయ్యాలని, లేని పక్షంలో ఇక్కడి నుండి వెళ్లిపోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్,మండల్ కౌన్సిల్ సభ్యులు బాబు, ఇమామ్, జంబూ రాంరెడ్డి లు పాల్గొన్నారు

# అండర్ ప్రింట్ బాక్స్ క్రికెట్‌ను ప్రారంభించిన మాజీమంత్రి మల్లారెడ్డి







**మేడ్చల్ – ఆగస్టు 8:(నవభూమి ప్రతినిధి)** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన టర్ఫ్ అండ్ ట్రీట్ బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి తదితరులు. పాల్గొన్నారు

# ఫాక్స్‌సాగర్ ఎఫ్టిఎల్ జరుగుతున్న భారీ భవన భవనాల నిర్మాణ పనులు నిలిపివేత

## " నిర్మాణాలకు సంబంధించి అనుమతి ప్రతాలను సమర్పించాలి' ఇరిగేషన్ అధికారుల అదేశం

**కుత్బుల్లాపూర్ – ఆగస్టు 8:(నవభూమి ప్రతినిధి)** మాజీమంత్రి కుటుంబ సభ్యులు చెరువు లను చెరబట్టారు వార్తకు సంబంధించిన పాక్స్ సాగర్ లో ఎఫ్టిఎల్ బఫర్ జోన్ షిరిడి సాయి బిల్డర్స్ పేరుతో భద్రారెడ్డి తదితరులు తోపుడు అనుమతులు తో 38000గజాల స్థలంలో భారీ భవనాలు నిర్మాణాలు జరుగుతున్నా విషయం తెలిసిందే.ఇరిగేషన్ డిఇ ఉదయ భాస్కర్రి–ఇరిగేషన్ అధికారులు, ప్రాథమికంగా ఎఫ్టిఎల్ బఫర్ష్లో నిర్మాణం ఉన్నందున నిర్మాణ పనులు చేయకూడదని చెప్పడమే కాకుండా, కన్స్ట్రక్షన్ సంబంధించిన అనుమతి పత్రాలను సమర్పించాలని ఆదేశించారు







# గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా తెలంగాణ

- ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి
- రాష్ట్రంలో "తోషిబా" రూ.347 కోట్ల పెట్టుబడి
- రూ.177 కోట్లతో ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ
- రూ.65 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీ ఆర్ జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్
- రూ.105 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సర్జ్ అరెస్టేర్ యూనిట్
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి








**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 8:** తెలంగాణను గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్ గా మార్చేందుకు మా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా రుద్రారం లోని తోషిబా ట్రాన్స్ మిషన్ %డ% డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణంలో రూ.347 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీఆర్జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్, సర్జ్ అరెస్టేర్ యూనిట్లను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. "అనతి కాలంలోనే తెలంగాణ తయారీ రంగంలో దేశానికి దిక్సూచిగా మారింది. 2024 –25 లో ఇండస్ట్రియల్ అవుట్ పుట్ రూ.2.77 లక్షల కోట్లు. ఇందులో 48 శాతం వాటా తయారీ రంగానిదే. 9 నెలల్లోనే రూ.లక్ష కోట్ల విలువైన మార్చండైజ్ ఎక్స్ పోర్ట్స్ రాష్ట్రం నుంచి జరిగాయి. జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ" అని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

**2040 నాటికి దేశీయ విద్యుత్ డిమాండ్ రెట్టింపు.**

"2040 నాటికి దేశీయ విద్యుత్ డిమాండ్ రెట్టింపు అవుతుందని ఆర్థిక సర్వే(2024 – 25) లెక్క తేల్చింది. ఈ డిమాండ్ ను అందిపుచ్చుకొని రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకొచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. తెలంగాణ ను రెన్యువబుల్స్ ఇంజిన్ ఆఫ్ ఇండియా గా మార్చాలనే సంకల్పంతో క్లీన్ %డ% గ్రీన్ ఎనర్జీ పాలసీ – 2025 ను తీసుకొచ్చాం. ఇప్పటికే క్లీన్ ఎనర్జీలో రూ.29వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగాం. 2030 నాటికి న్యూ రెన్యువబుల్ కెపాసిటీని 20వేల మెగా వాట్లకు పెంచేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం" అని చెప్పారు.

**ప్రత్యేకంగా గ్రీన్ ఎనర్జీ ఎక్విప్ మెంట్ జోన్లు**

"బ్యాటరీలు, పవర్ కాంపోనెంట్స్, స్మార్ట్ గ్రిడ్స్ తదితర రంగాల్లో తోషిబా లాంటి దిగ్గజ సంస్థలను తెలంగాణాకు ఆహ్వానించేందుకు ప్రత్యేకంగా గ్రీన్ ఎనర్జీ ఎక్విప్ మెంట్ జోన్లు ఏర్పాటు చేయబోతున్నాం.

స్మార్ట్ ఎనర్జీ సొల్యూషన్స్ కోసం తోషిబా – తెలంగాణ ఆర్ అండ్ డీ హబ్ కు శ్రీకారం చుట్టబోతున్నాం. క్లీన్ టెక్, సెమీ కండక్టర్స్, రోబోటిక్స్, అడ్వాన్స్ మాన్యుఫాక్చరింగ్ లో పెట్టుబడులకు తెలంగాణలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ వేదిక ద్వారా జపాన్ కంపెనీలను రాష్ట్ర ప్రభుత్వం తరపున సాదరంగా ఆహ్వానిస్తున్నా" అని అన్నారు.

**దుష్ప్రచారానికి ధీటైన సమాధానం తోషిబా**

"కొత్త పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చి మన యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో నే అంతర్జాతీయ, జాతీయ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటున్నాం. కానీ.. కొందరు కావాలని పని గట్టుకొని వాటిని ఉత్తుత్తి ఎంవోయూ లు అంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ విమర్శలకు ఈరోజు మేం కాదు, తోషిబా కంపెనీనే మీకు ధీటైన సమాధానం ఇస్తుంది. ఈ ఏప్రిల్లో లో జపాన్ పర్యటనలో రూ. 562 కోట్ల పెట్టుబడులకు సంబంధించి తోషిబా కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుంది. బుల్లెట్ ట్రైన్ స్పీడ్ తో ఈరోజు రూ.177 కోట్లతో ఏర్పాటు చేయబోయే ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ నిర్వహించుకున్నాం. రూ.65 కోట్లతో ఏర్పాటు చేసిన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీ ఆర్ జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్,

రూ.105 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సర్జ్ అరెస్టేర్ ను ప్రారంభించుకున్నాం. ఈ పెట్టుబడులతో ఎనర్జీ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకట స్వామి, ఐటీ శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, జపాన్ ఎంబసీ ఎకనామిక్ %డ% డెవలప్మెంట్ మంత్రి తోషిబా కార్పొరేషన్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కుటుంబమే అవినీతి, దోపిడీకి కేరాఫ్, కొత్త ప్రభాకర్ రెడ్డిపైనా జగ్గారెడ్డి తీవ్ర విమర్శ



**గాంధీభవన్ 08 ఆగస్టు (నవభూమి ప్రతినిధి):** హైదరాబాద్‌లో కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి తీవ్ర స్థాయిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబం, కొత్త ప్రభాకర్ రెడ్డి, హరీష్ రావు తదితరులను ఆక్షేపించారు. అలీబాబా నలభై దొంగల ముఠాతో పోల్చుతూ కేసీఆర్ కుటుంబాన్ని అవినీతి, దోపిడీ, భూ కబ్జా, లిక్కర్, ఇసుక మాఫియాల్లో నిమగ్నమైన వారిగా వర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 30 శాతం కమిషన్ వసూలు చేసి, వేల కోట్ల రూపాయలు మింగేసారని, అందుకే హరీష్ రావుప్రాజెక్టు దగ్గరేపడుకున్నారని విమర్శించారు.భూములు, చెరువులు కబ్జా చేయడం, లిక్కర్ దందాలు నడపడం, పబ్బులు నిర్వహించడం, ఢిల్లీ వరకు వ్యాపారం విస్తరించడం కేసీఆర్ కుటుంబం పనిగా మారిందని ఆరోపించారు. కేటీఆర్, సంతోష్ లకు లిక్కర్ రూట్లపై ఆధిపత్యం ఉందని, పెద్దమ్మగుడి నుండి మాదాపూర్ వరకు రాత్రింబవళ్లు లావాదేవీలు జరిగేవని తెలిపారు.ప్రభాకర్ రెడ్డి ప్రజలకు ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరిన జగ్గారెడ్డి, "నాకున్నంత ఆస్తి మీకు ఉంటే రైతులకు పంచుతారా? దమ్ముంటే మీ వెయ్యి కోట్లను పంచండి" అని సవాలు చేశారు. తాను పబ్లిక్ లీడర్ అని, ప్రభాకర్ రెడ్డి లాంటి ప్యాకేజీ లీడర్ కాదని ఎద్దేవా చేశారు.కేసీఆర్ పాలనలో రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వేధించారని, పోలీసులను బెడ్‌రూం వరకు పంపారని ఆరోపించిన ఆయన, "ఇప్పుడు మీ బెడ్‌రూం లోకి పోలీసులు వస్తే మీకు నొప్పి ఏంటో తెలుస్తుంది" అని ప్రతిస్పందించారు. కేసీఆర్ కుటుంబం ఖజానా దోపిడీ, అప్పుల్లో కూడా కమిషన్ వసూలు చేయడంలో ఎక్స్‌పర్ట్ అని, అడ్డంగా దోచి, మళ్లీ పొగరు నెత్తినెక్కి మాట్లాడుతున్నారని విమర్శించారు.రాహుల్ గాంధీ కుటుంబమే సమస్త మతాల రక్షకులని, బీజేపీ మాత్రం బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తుందని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ లక్ష్యం కేసీఆర్ అరాచకాలను బహిర్గతం చేయడమేనని స్పష్టం చేశారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి: మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి



**మేడ్చల్ – ఆగష్టు 8:(నవభూమి ప్రతినిధి)** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతపూర్ లో శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో జరిగిన అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకోవడం జరిగింది.

## అర్హులైన వారందరు కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి

### నియోజవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్– ఆగష్టు 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం శ్రీ రామ్ నగర్ పరిధిలోని బేకరి గడ్డ వాసులు మధుపతి ప్రభు లింగం గారి కుమార్తె మధుపతి సంగీత గారికి రూ. 1,00116/- ల కల్యాణ లక్ష్మీ చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్పార్టీకార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గఫ్ఫార్, ఖలీమ్, అసిఫ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

## 15న వికలాంగుల పెన్షన్ దారులు మహాగర్జనకు పెద్ద ఎత్తున తరలిరావాలి

**కుత్బుల్లాపూర్– ఆగష్టు 8:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం ఐడిఏ జీడిమెట్ల నరసింహా బస్తీలో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల పెన్షన్ల పెంపు కొరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నరసింహా బస్తీలో చిలువేరు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ సూరి పాక వాసుదేవరావు మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసి చేయూత పెన్షన్దారుల సమస్య పైన మాట్లాడుతూవృద్ధులువితంతువులకు వికలాంగులకు ప్రభుత్వం వెంటనే 4000 అలాగే 6000 పెన్షన్ పెంచి ఇవ్వాలని ఈనెల 15వ తారీఖున జరగబోవు కుత్బుల్లాపూర్ కూకట్పల్లి నియోజకవర్గాల వికలాంగుల చేత పెన్షన్దారుల మహా గర్జన సన్నాహక సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపు ఇవ్వడం ఈ కార్యక్రమంలో సిల్వర్ శ్రీనివాస్ మాదిగ రాస మల్ల యాదగిరి మాదిగ ఇష్టం రమేష్ మాదిగ నడిమి దొడ్డి సలోమి మాదిగ సిల్కు కృష్ణయ్య గాదరి రజిత యాదయ్య లక్ష్మి హుస్సేన్ ఎండి మస్తాన్ పాల్గొన్నారు



# ల్యాండ్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలి

- పేదలను భయభ్రాంతులకు గురి చేస్తున్న రౌడీ మూకలు
- బీజేపీ శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్ ఆరోపణ

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 8:** పేదలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ల్యాండ్ మాఫియాపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ ఎం.రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ లో నివాసం ఉంటున్న రామకృష్ణ ఇంటిపై కొంత మంది రౌడీ మూకలు దాడికి పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఓ వర్గానికి చెందిన గూండాలు వారి ఇంటిని ఖాళీ చేయాలని మహిళలను దారుణంగా కొట్టి బెదిరించి వెళ్లారని, పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. స్థానికులంతా సంఘటితమై రియల్ ఎస్టేట్ రౌడీ మూకలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఎవరికీ భయపడవద్దని, మీకు అండగా మేము ఉంటామని బాధిత కుటుంబానికి స్థానికులకు ధైర్యం చెప్పారు. రాయదుర్గం ఇన్స్పెక్టర్ తో మాట్లాడి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ రవికుమార్ యాదవ్ చేశారు. బాధిత





కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బిజెపి నాయకులు ఆంజనేయులు సాగర్, అరవింద్, మన్యంకొండ, ఆత్మారాం, రాజేందర్, వెంకటేష్, నరసింహ, ప్రవీణ్, రమేష్, తదితరులు ఉన్నారు

## ఆర్థిక సంవత్సరం 2026 తొలి త్రైమాసికంలో

# మెరుగైన ఆదాయ వృద్ధి నమోదు

- ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్‌బి దీర్ఘకాలిక విస్తరణకు తోడ్పడనున్న వ్యూహాత్మక పెట్టుబడులు

**ఖైరతాబాద్ ఆగస్టు 08 (నవభూమి ప్రతినిధి)-** 50కు పైగా వినూత్న శీతలీకరణ పరిష్కారాల తయారీలో అగ్రగామిగా ఉన్న ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్, జూన్ 30, 2025 (2026 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం)తో ముగిసిన త్రైమాసికంలో ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ప్రకటించింది, లాభదాయకత పరంగా తాత్కాలిక అవరోధాలు కనిపించినప్పటికీ ఆదాయ వృద్ధిలో మెరుగైన ధోరణిని ప్రదర్శించింది.ఈ త్రైమాసికంలో, కంపెనీ రూ. 111.50 కోట్ల కార్యకలాపాల నుండి ఏకీకృత ఆదాయాన్ని నివేదించింది, ఇది ఆర్థిక సంవత్సరం 2025 మొదటి త్రైమాసికంలోని రూ. 85.23 కోట్లతో పోలిస్తే 30 శాతానికి పైగా వార్షిక వృద్ధిని నమోదు చేసింది. అయితే, కాలానుగుణ ఇన్‌పుట్ వ్యయ హెచ్చుతగ్గులు, పెరిగిన ఫైనాన్స్ ఖర్చులు , ఇన్వెంటరీ సర్దుబాట్ల కారణంగా, కంపెనీ గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదు చేసిన రూ. 3.64 కోట్ల లాభంతో పోలిస్తే ఆర్థిక సంవత్సరం 2026



| Q1 FY26 | REVENUE | EBITDA | EBITDA Margin | PAT | PAT Margin | EPS |
|---|---|---|---|---|---|---|
| | ₹111.50 cr. | ₹4.53 cr. | 4.06% | ₹-1.47 cr. | -1.32% | ₹ -0.90 |

Financial Performance Summary (Consolidated) (₹ in Cr. except EPS)

| Metric | Q1 FY26 (₹) | Q4 FY25 (₹) | Q1 FY25 (₹) |
|---|---|---|---|
| Revenue from Operations | 111.50 Cr | 180.35 Cr | 85.23 Cr |
| Total Income | 111.63 Cr | 180.82 Cr | 85.33 Cr |
| EBITDA (approx) | 4.53 Cr | 21.85 Cr | 6.13 Cr |
| Profit Before Tax | -1.84 Cr | 16.06 Cr | 4.74 Cr |
| Profit After Tax (PAT) | -1.47 Cr | 11.66 Cr | 3.64 Cr |
| EPS (Basic & Diluted) | -0.90 | 7.42 | 2.35 |

మొదటి త్రైమాసికంలో రూ. –1.47 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది స్వల్పకాలిక ప్రభావం అని వ్యాపారం అంతర్లీన ఫండమెంటల్స్ బలంగా ఉన్నాయని యాజమాన్యం నొక్కి చెప్పింది. ఈ ఫలితాలపై ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ చంద్రకాంత్ పి. పటేల్ మాట్లాడుతూ,లి "మా కష్టపడ్డ నిరంతర నమ్మకం మాకు ప్రోత్సాహాన్నిస్తోంది. తాత్కాలిక ఖర్చు సంబంధిత ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, మా బహుముఖ విస్తరణ వ్యూహం , రాబోయే నిధుల సేకరణ ప్రణాళికల ద్వారా రాబోయే త్రైమాసికాల్లో లాభదాయక వృద్ధిని అందించగలమని మేము నమ్మకంగా ఉన్నాము" అని అన్నారు.

# పోకిరీలపై సైబరాబాద్ షీ టీమ్స్ కొరఢా

- వారం రోజుల్లో 33 మంది అరెస్ట్
- డబ్ల్యు అండ్ సిఎస్‌డబ్ల్యు డీసీపీ కె.సృజన



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 8:** మహిళలు, యువతులు, చిన్నారుల భద్రతే లక్ష్యంగా సైబరాబాద్ పోలీసులు చేపడుతున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. సైబరాబాద్ మహిళా, శిశు భద్రతా విభాగం (డబ్ల్యు అండ్ సి.ఎస్.డబ్ల్యు.) ఆధ్వర్యంలో షీ టీమ్స్ బృందాలు పోకిరీల భరతం పడుతున్నాయి. ఆగస్టు 3వ తేదీ నుంచి 8వ తేదీ మధ్య కేవలం వారం రోజుల వ్యవధిలోనే సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో 132 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో అసభ్యంగా ప్రవర్తిస్తున్న 33 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారిపై పెట్టీ కేసులు నమోదు చేసి, కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చినట్లు సైబరాబాద్ డబ్ల్యు అండ్ సి.ఎస్.డబ్ల్యు డీసీపీ కె.సృజన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే వారంలో మహిళల నుంచి వివిధ మాధ్యమాల ద్వారా 25 ఫిర్యాదులు స్వీకరించి, వాటిపై తక్షణమే స్పందించారు. మరోవైపు నివారణ చర్యల్లో భాగంగా 61 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కుటుంబ కలహాలపై కూడా పోలీసులు దృష్టి సారించారు. ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లో 21 జంటలకు కౌన్సెలింగ్ ఇచ్చి వారి కుటుంబాలను తిరిగి కలపడానికి ప్రయత్నించారు. యాంటీ–హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఎ.హెచ్.టి.యు.) ఆధ్వర్యంలో సుమారు 110 మందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మానవ అక్రమ రవాణా, బాల కార్మికులు, బాల్య వివాహాలు, సైబర్ బెదిరింపులు, వేధింపులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100, సైబర్ క్రైమ్స్ 1930 వంటి హెల్ప్ లైన్ల నంబర్ల ప్రాముఖ్యతను డిసిపి కె.సృజన తెలియచేశారు.

# కుండపోత వర్షాన్ని మెట్టు కాని గూడెంకు రాకపోకలు బంద్

**జలమయమైన కాలనీలు.. పట్టించుకోని అధికారులు**



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 8:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్ మెట్టుగానీగూడ ఆదర్శనగర్కు మహాలక్ష్మి నగర్ కు వెళ్లే దారి జనాలు రావాటనికి పోవడానికి రాకపోకలు ఆగిపోయాయి. అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు ఆలోచన చేసి మరమ్మతులు చేసి,సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనీ కోరారు

# వర్షం నీరు సమస్య తలెత్తే కుండా చర్యలు తీసుకుంటాం



**కుత్బుల్లాపూర్- ఆగష్టు 8:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి పైప్ లైన్ రోడ్డిడు లో నిన్న కురిసిన భారీ వర్షానికి వర్షపు నీరు డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని చుట్టూ పక్కల ఉన్న అపార్ట్మెంట్వాసులు తెలియజేయడంతో అపార్ట్మెంట్స్ వాసులతో కలిసి పర్యటించి సంబంధిత కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నర్సింహులు ,జిహెచ్ఎంసి అధికారులు వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో ప్రభాకర్ రెడ్డి,రమణ రెడ్డి,మూర్తి,బోస్ బాబు, అనిల్దేశయ్, నాగేందర్, సరస్వతి, అచ్చుత్ రెడ్డి, నాయుడు, రూపేష్,కౌశిక్, కృష్ణయ్య,సంతోష్,సతీ-ష్చక్రవర్తి,శ్రవణ్, అర్జున్ ముదిరాజ్,మహేష్,శివ తదితరులు పాల్గొన్నారు

# 12న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**అపోలో హెూమ్ కేర్‌లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ**

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఆగస్టు 08 :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు అపోలో హెూమ్ కేర్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 12న మంగళవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో హెూమ్ కేర్‌లో హెూమ్ కేర్ నర్సులు 30, ఖాళీలకు గాను జిడిఏ., ఎంపిహెచ్ డబ్ల్యూ., డిపిహెచ్ఎంఏ., జిఎన్ఎం. అర్హత గల వారు, నర్సింగ్ సూపర్వైజర్ 2 ఖాళీలకు గాను జిఎన్ఎం., పీబిఎస్సి., బీఎస్సీ/ఎంఎస్సీ నర్సింగ్ అర్హత గల వారు, లిబయో మెడికల్ ఎగ్జిక్యూటివ్ 2 ఖాళీలకు గాను బీటెక్ బయో మెడికల్ అర్హత గల 18 నుండి 30 సంవత్సరాల యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మంలో ఉన్నాయని, ఎంపికైన వారికి వేతనం 25 వేల నుండి 42 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం 34 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

## మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఆఫ్

# ఫార్మసీ కళాశాలలో గ్రాడ్యుయేట్ డే

- గ్రాడ్యుయేషన్ డేలో 86/మందికి- ప్రసిద్ధ సంస్థలో ఉద్యోగ అవకాశాలు,
- కోర్సు లు పూర్తి చేసిన వారికి పట్టాలు అందజేశారు





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 8:(నవభూమి ప్రతినిధి)** మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ , మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో సంయుక్తంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి. టెక్, బి. ఫార్మసీ ఎంబిఏ కోర్సులు పూర్తి చేసిన వారికి ఉత్తీర్ణత పట్టాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్లాది నాగార్జున్ హెడ్ ఏ ఐ క్యాపబిలిటీ డెవలప్మెంట్ టెక్ మహీంద్రా, మిస్టర్ మారియో డేవిడ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్గనైజేషనల్ డెవలప్మెంట్ జేపీ మోర్గాన్ శ్రీ .మనీష్ దుబే డైరెక్టర్ గ్లోబల్ లాబలింగ్ ఫార్మాసిటికల్స్ హైదరాబాద్వాల్గొనిఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులకు పట్టాలను అందజేయడం జరిగింది. కళాశాల డైరెక్టర్ డాక్టర్ పిసి శ్రీధర్ మాట్లాడుతూదేశంలోనిబాధ్యతాయుతమైన పౌరులుగా గ్రాడ్యుయేట్లను రూపొందించడంలో ఉపాధ్యాయుల యొక్క కృషి చాలాగొప్పది అంకితభావం ద్వారా నేర్చుకోవడం అనేది ఒక నిరంతర ప్రక్రియ నేటి సమాజంలో ఆధునికతకే అగ్రస్థానం లభిస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని నూతనావిష్కరణలతో అభివృద్ధి వైపు పయనించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళి ప్రసాద్, కళాశాల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ శ్రీమతి అను శ్రేయ రెడ్డి వీరితో పాటుగా చైర్మన్ . మర్రి లక్ష్మణ్ రెడ్డి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. అర్జబ్ మాలిక్, కళాశాల డీన్ ఆఫ్ అకాడమిక్స్ వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు విద్యార్థుల యొక్క తల్లి దండ్రులు పాల్గొన్నారు. ఈ వేడుకలో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, మెకానికల్, బి ఫార్మసీ %ద% మాస్టర్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ వంటి వివిధ శాఖలకు చెందిన విద్యార్థులు తమ డిగ్రీలను పొందారు. కాలేజ్ ప్లేస్మెంట్ సెల్ ద్వారా అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లలో 86% మంది 43 ప్రసిద్ధ సంస్థలలో ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయని డైరెక్టర్ తెలిపారు జరిగింది.

# ఓటర్ల జాబితా అవకతవకలపై సిపిఎం నిరసన ప్రదర్శన

- కేంద్రప్రభుత్వానికి కీలుబొమ్మగా మారిన ఎలక్షన్ కమిషన్

**సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ సభ్యులు బి. వెంకటరామయ్య, రాథోడ్ సంతోష్**



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 8:(నవభూమి ప్రతినిధి)** బీహార్ ఓటర్ల జాబితా అవకతవకల విషయంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సిపిఎం పార్టీ బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ ఏనుగు బొమ్మ సెంటర్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ సభ్యులు బి. వెంకటరామయ్య, రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ. ఎలక్షన్ కమిషన్ స్వతంత్రగా వ్యవహరించి నిర్ణయాలు తీసుకునే అధికారం ఉంది కానీ ఎలక్షన్ కమిషన్ కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారింది అన్నారు కేంద్ర ప్రభుత్వం కను సన్నులలో నడుస్తుందని అన్నారు ప్రత్యేక సమగ్ర సర్వే పేరుతో బీహార్ లోని దాదాపు 67 లక్షల ఓట్లు తొలగించారని తొలగించిన ఓట్లన్నీ ఎన్డీఏ పక్షానికి వ్యతిరేకంగా ఓట్లు వేస్తారని భావించి తీసివేశారని అన్నారు విపక్షాలు వామపక్షాలు కారణాలు అడిగితే వారంతా వలసవాదులు సరైన పత్రాలు వారి వద్ద లేవని అందుకే తొలగించామని అన్నారని అన్నారు గత ఎలక్షన్లో ఎన్డీఏ 92 స్థానాల్లో చాలా తక్కువఓట్లతో ఓడిపోయిందని ఈసారి వారు గెలుస్తారని అందుకే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్ తో కుమ్మక్కై ఇలాంటి తప్పుడు పద్ధతులు అవలంబిస్తున్న అన్నారు అసలు ఇప్పుడే బీహార్ లో సమగ్ర సర్వే ఎందుకు చేయవలసి వచ్చిందో చెప్పాలని ఎలక్షన్స్ లేని రాష్ట్రాల్లో ప్రత్యేక సమగ్ర సర్వే చేయొచ్చు గాని ప్రతిపక్షాలు వామ పక్షాలు నిలదీయగా అప్పుడు ఎలక్షన్ కమిషన్ దీనిని భారతదేశం వ్యాప్తంగా సమగ్ర సర్వే నిర్వహిస్తామని చెప్పారని అన్నారు ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని తీసివేసిన 67 లక్షల ఓట్ల వివరాలు ఇవ్వాలని ఎలక్షన్ కమిషన్ కు ఆదేశించిందని అన్నారు ఓటు వేయటానికి అర్హత పత్రాలుగా ఆధార్ కార్డు ఓటర్ ఐడి కార్డు చెల్లించాలా అని సుప్రీంకోర్టు ఎలక్షన్ కమిషన్ ని అడిగిందని అన్నారు.. గత అసెంబ్లీ ఎలక్షన్లో కర్ణాటకలో కూడా అనేక అవకతవకలు జరిగాయని కొన్ని లెక్కలు తో సహా రాహుల్ గాంధీ ప్రజెంటేషన్ చేశారని తెలిపారు.. ఎలక్షన్ కమిషన్ కేంద్ర ప్రభుత్వం చేతిలోకీలుబొమ్మగా మారిందని గుర్తింపు కార్డు విషయంలో ఆధార్ కార్డు ఎలక్షన్ కమిషన్ జారీచేసిన గుర్తింపు కార్డు విషయంలో ఆధార్ కార్డు ఎలక్షన్ కమిషన్ జారీచేసిన ఓటర్ ఐడి కార్డ్ చెల్లవని చెబుతున్నారని బర్త్ సర్టిఫికెట్ పాస్పోర్ట్ ని చూపించాలని ఎలక్షన్ కమిషన్ అడుగుతుందని చిన్నచిన్న పనులు చేసుకునేవారు కూలీ పని చేసుకునేవారు ఈ ఆధారాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పని మానుకుని తిరగాలని అది సాధ్యమయ్యే పని కాదని అన్నారు మనము కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందని కాబట్టి దీనికి వ్యతిరేకంగా రాబోయే కాలంలో అప్రజా స్వామ్యంగా వ్యవహరిస్తున్న ఎలక్షన్ కమిషన్ విధానాలను కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాచుపల్లి మండల కమిటీ సభ్యులు బాలవెంకటేశ్వర్‌రావు,ఎం.చంద్రశేఖర్, కృష్ణయ్య, సిపిఎం పార్టీ నాయకులు బాలపీర్లాలు, అక్బర్, ప్రవీణ్, ధనుష్,కృష్ణారావు, భగత్, పాల్గొన్నారు.